
గిద్దలూరు: వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి


దర్శిలో జెండా ఎగురవేస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి


పొదిలి : విశ్వనాథపురంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేస్తున్న అన్నా కృష్ణ చైతన్య


ముండ్లమూరులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి


మార్కాపురం: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, పక్కన పార్టీ నాయకులు


వై.పాలెంలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జి తాటిపర్తి

సంక్షేమం, అభివృద్ధే అజెండా

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ పడిలో అడుగిడింది. ప్రజా సంక్షేమం, అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతున్న వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఓ సంబరంలా నిర్వహించారు. పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లో ఊరూవాడా వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడింది. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, కేపీ నాగార్జునరెడ్డి, పార్టీ ఇన్‌చార్జిలు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మండల పార్టీ కన్వీనర్ల నేతృత్వంలో కేక్‌లు కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. - సాక్షి నెట్‌వర్క్


పుల్లలచెరువులో కేక్ కట్ చేస్తున్న పార్టీ కన్వీనర్‌తో పాటు నాయకులు


రాచర్లలో కేక్ కట్ చేస్తున్న యేలం మురళీకృష్ణ, పార్టీ నాయకులు


తర్లుపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ భూలక్ష్మి


బేస్తవారిపేటలో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ ఓసూరారెడ్డి


కొమరోలులో కేక్‌ను తినిపిస్తున్న జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు


కురిచేడులో మాట్లాడుతున్న వైవీ సుబ్బయ్య


దొనకొండలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


తాళ్లూరు: తూర్పుగంగవరంలో..


పెద్దదోర్నాలలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన వారితో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

గిద్దలూరు రూరల్: మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని బీసీ కాలనికి చెందిన 50 వాల్మీకి కుటుంబాల వారు గిద్దలూరు సమన్వయకర్త, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సమక్షంలో టీడీపి నుంచి వైఎస్సార్ సీపీలో చేరి పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు మండ్ల పెద్ద రంగస్వామి, ఎడమ రాంమూర్తినాయుడు, రంగనాయకులు, బాలరంగయ్య, చిన్నరంగస్వామి, చిన్న రంగనాయకులు, రత్తయ్య, ప్రసాద్, కాశీరావు, పూజారి శ్రీనివాలు ఉన్నారు. మాజీ ఎంపీపీ కడప వంశీధరరెడ్డి, కృష్ణారెడ్డి, ఎదురు శ్రీనివాస రెడ్డి, స్వామిరంగారెడ్డి పాల్గొన్నారు.

కొప్పు కొండ రోడ్డు విస్తరణకు ఆర్థిక సాయం

యర్రగొండపాలెం: కొప్పు కొండపై వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం కోసం రోడ్డు విస్తరణ చేసేందుకు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ రూ.1.50 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు మంగళవారం రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కొప్పు కొండపై దాదాపు ఒకటిన్నర కిలో మీటర్ల మేర విస్తరణ పనులు చేయడంతో భక్తులు తమ వాహనాలపై నేరుగా స్వామివారి ఆలయం వద్దకు చేరుతారని ఆ దేవాలయ నిర్వాహకుడు అనిశెట్టి ఏడుకొండలు తెలిపారు. ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాములు నాయక్ పాల్గొన్నారు.

సప్తాహ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో శ్రీదేవి భూదేవి సమేత అమలక లక్ష్మీనారాయణ(వెంకచ్చమ్మ) దేవస్థానంలో సప్తాహ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పూజా కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ డీవీ కృష్ణారెడ్డి, గౌరవ అధ్యక్షుడు డి.సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి పి.చెంచయ్య, కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలే జగనన్న ప్రచారాస్త్రాలు


పొదిలిలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న కృష్ణ చైతన్య

పొదిలి రూరల్: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలే జగనన్న ప్రచార అస్త్రాలని వైఎస్సార్ సీపీ యువనేత అన్నా కృష్ణ చైతన్య పేర్కొన్నారు. మంగళవారం పొదిలి నగర పంచాయతీలోని విశ్వనాథపురం 10వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి గత నాలుగేళ్ల పది నెలల్లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, పార్టీ నేతలు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కేవీ రమణారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, జి.శ్రీనివాసులు, గొలమారి చెన్నారెడ్డి, గుజ్జుల సంజీవరెడ్డి, దుగ్గెంపూడి శ్రీనివాసులు, ఎస్కే నూర్జహాన్‌బేగం, యక్కలి శేషగిరిరావు, కె.నరసింహరావు, సాయి రాజేశ్వరరావు, గూడూరి వినోద్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

పెద్దారవీడు: విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సర్పంచ్ గుడ్డెపోగు రమేష్ అన్నారు. మండలంలో సుంకేసుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ హెచ్‌ఎం పి.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. విద్యార్థులకు పరీక్ష అట్టలు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పేరెంట్స్ కమిటీ చైర్మన్ దుగ్గి చిన్ననారపరెడ్డి పాల్గొన్నారు.

వేరుకుళ్లు నివారించాలి

తర్లుపాడు: నిమ్మ, బత్తాయిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యాన అధికారి రమేష్ సూచించారు. తర్లుపాడులోని నిమ్మ, బత్తాయి తోటలను మంగళవారం ఆయన పరిశీలించారు. వేరుకుళ్లు ద్వారా చనిపోయిన మొక్కలను పరిశీలించి, సమగ్ర నివారణ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు.

నేడు మార్కండేశ్వర స్వామి రథోత్సవం

మార్కాపురం టౌన్: జగదాంబ సమేత మార్కండేశ్వరస్వామి ఉత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం 5 గంటలకు రథోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ ఈ.చెన్నకేశవరెడ్డి తెలిపారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఓటింగ్ విధానంపై అవగాహన

తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడులో ఈవీఎంలతో ఓటు వేసే విధానంపై ప్రజలకు సెక్టార్ అధికారి టి.వెంకటేశ్వర్లు మంగళవారం అవగాహన కల్పించారు. ఓటింగ్‌పై ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ఏఎస్ఐ రామకృష్ణారెడ్డి, బీఎల్ఓ ఎన్.విజయభాస్కర్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు రవితేజ, వీఆర్ఎలు చెన్నయ్య, రంగారావు, రసూల్ పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కేజీబీవీలో 6, 8వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్(ఎంపీసీ)లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో 40, 8వ తరగతిలో 4, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 40 సీట్లకు ఏప్రిల్ 11వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 85007 23716ను సంప్రదించాలని కోరారు.

ఒన్ స్టేషన్ ఒన్ ప్రొడక్ట్‌తో స్థానిక ఉత్పత్తులకు చేయూత

కంభం: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఒన్ స్టేషన్ ఒన్ ప్రొడక్ట్ యూనిట్ల ద్వారా సమాజంలో అట్టడుగు వర్గాలకు అదనపు ఆదాయ వనరులు ఏర్పడతాయని రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ తిరుమలరావు అన్నారు. మంగళవారం కార్యక్రమాన్ని ప్రధానమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభించగా రైల్వేశాఖ అధికారులు కంభం రైల్వే స్టేషన్‌లో స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రజలకు పథకంపై అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా స్థానిక, సంప్రదాయ ఉత్పత్తులు విక్రయించుకునే వీలు కలుగుతుందన్నారు. రైల్వే స్టేషన్‌లో 25 ఏళ్లుగా పోర్టర్‌గా నిజాయితీగా పనిచేస్తున్న పీరుసాహెబ్ బీజేపీ నాయకుడు మంచాల బ్రహ్మేశ్వర ప్రసాద్ శాలువాతో సత్కరించారు. రిటైర్డ్ స్టేషన్ మాస్టర్ రమణారావు, రిటైర్డ్ సీటీఓ మీనిగ ప్రసాద్ పాల్గొన్నారు.

చట్ట ప్రకారమే ఏబీఎం ఆస్తుల కొనుగోలు

మార్కాపురం: మార్కాపురం పట్టణంలో ఏబీఎం ఆస్తులను చట్ట ప్రకారమే కొనుగోలు చేశానని ఎస్ఎస్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ నాదెళ్ల సుబ్రహ్మణ్యం మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఇటీవల కొంత మంది వ్యక్తులు సోషల్ మీడియాలో తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. ఏబీఎం ఆస్తులను 1996-97లో కావలికి చెందిన పీఏబీసీ ద్వారా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని పేర్కొన్నారు. అన్ని డాక్యుమెంట్లు, కోర్టు తీర్పులు ఉన్నాయని, ఎవరొచ్చినా వాటిని చూపిస్తానని చెప్పారు. ఇటీవల కొందరు తన వద్దకు వచ్చి డబ్బు అడిగారని, ఇవ్వకపోవడంతో బ్లాక్‌మెయిల్ చేస్తున్నానని, వారిపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రశాంతంగా ఉన్న ఎస్ఎస్ నగర్‌లోని ప్రజల్లో భయాందోళనలు కలిగించేందుకు కుట్ర చేస్తున్నారన్నారు. అక్కడ ప్రభుత్వ అనుమతి లేకుండా భవనాలు కట్టుకున్న వారికి మాత్రమే నోటీసులు ఇవ్వాలని హైకోర్టు పేర్కొందని, అందరికీ నోటీసులివ్వాలన్నట్లుగా ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


సబ్సిడీ పురుగుమందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

బేస్తవారిపేట: రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందని ఎంపీపీ వేగినాటి ఓసూరారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. రైతు భరోసా కేంద్రాల ఏర్పాటు, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, రైతు భరోసాతో సీఎం జగనన్న రైతులకు అండగా నిలిచారన్నారు. ఎన్‌పీఎస్‌ఎం పథకంలో 50 శాతం సబ్సిడీపై రైతులకు పురుగు మందులు పంపిణీ చేశారు. మండలంలో అన్ని పంటల దిగుబడులు తగ్గడంతో కరువు మండలంగా ప్రకటించాలని రైతులు కోరారు. 2016-19 వరకు నష్టపోయిన పంటలకు ఇన్సూరెన్స్ పెండింగ్ ఉన్న రైతులు ఆర్‌బీకేల్లో పూర్తి వివరాలు అందజేయాలని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. జెడ్పీటీసీ బీవీ రాజయ్య, గిద్దలూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు డి.బాలాజీనాయక్, ఏఓ జక్కం మెర్సీ, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఏ.కోటారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

మార్కాపురం టౌన్: శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ఎస్సై అబ్దుల్ రెహమాన్ హెచ్చరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మంగళవారం ఆయన బీఎస్ఎఫ్ జవాన్లతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తమ వీధుల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. బీఎస్ఎఫ్ ఎస్సై ఆశీష్‌కుమార్, స్థానిక ట్రాఫిక్ ఇన్‌ఛార్జి అల్లావుద్దీన్, భద్ర తదితరులు పాల్గొన్నారు.